# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 172 శుక్రవారం 26 - 07 - 2024 పేజిలు : 08 వెల : 5


## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగు పెట్టించేలా..వ్యవసాయాన్ని గాడిలో పెట్టించేలా...అనేక రంగాలను భ్రష్టు పట్టించి, అప్పులు చేసిన తెలంగాణను తలెత్తుకునేలా చేసేలా...కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి వార్షిక బడ్జెట్‌ను గురువారం అసెంబ్లీకి సమర్పించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో దివాళా తీయించిన క్రమంలో మళ్లీ పట్టాలకు ఎక్కించేలా ప్రభుత్వం పూనుకుందని చెబుతూ ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మండలిలో మంత్రి శ్రీదర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఎన్నికలు ముగిసి, కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత.. కేటాయింపులు ఏవీ లేకపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆరుగ్యారెంటీల అమలు, ఇచ్చిన హామీలు పూర్తి చేయడం, అన్నిరంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడవే లక్ష్యంగా ప్రకటిస్తూ..డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో పూర్తిస్థాయి పద్దును ప్రవేశపెట్టారు. రూ. 2,91,159కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనిలో మూలధన వ్యయం రూ. 33,487 కోట్లుగా చెప్పారు. పన్ను ఆదాయం 1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ. 35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా 26.216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు



21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ. 57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్‌ను తిరిగి ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికే సింహభాగం ప్రకటించారు. రూ. 72,659 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇది రైతుల తలరాతలు మార్చే చరిత్రాత్మక నిర్ణయమన్నారు. దేశ చరిత్రలో వ్యవసాయరంగానికి ఇది ఒక మైలురాయి అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. రైతు భరోసా సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామని, బడ్జెట్అంటే.. కేవలం అంకెల సమాహారం కాదు. విలువలు, ఆశల వ్యక్తీకరణ

2లో

కాంగ్రెస్ ప్రభుత్వానికి

## నిర్దిష్ట విధానం లేదు

- బడ్జెట్‌లో అన్నిరంగాలను విస్మరించారు
- వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై అస్పష్టత
- మీడియా పాయింట్ వద్ద కెసిఆర్ విమర్శలు
- ఓటమి తరవాత తొలిసారి అసెంబ్లీకి హాజరు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు జూలై25 : తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన తొలిసారి అసెంబ్లీకి హాజరయ్యారు. కెసిఆర్ ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్న వారి ఉత్కంఠకు తెరదించుతూ సమావేశాలకు వచ్చారు. బడ్జెట్ ప్రసంగం తరవాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్ల చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదని అన్నారు. ప్రభుత్వానికి ఒక విదానమంటూ లేదన్నారు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం.

2లో

బడ్జెట్‌పై కెసిఆర్

## వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గు

- బిజెపి ఆదేశాలతో అసెంబ్లీకి వచ్చారని మండిపాటు
- కేంద్రబడ్జెట్‌పై స్పందించకుండా..ఇక్కడ విమర్శలా
- అసెంబ్లీలో చర్చకు ఎందుకు రాలేదని నిలదీసితన సీతక్క



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత, విపక్ష నేత కేసీఆర్ చేసిన కామెంట్స్‌కు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు.. కేసీఆర్ వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. తెలంగాణకు ద్రోహం చేసన కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేస్తే కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడని కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్‌నువిమర్శించడం ఆశ్చ ర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని సీతక్క అన్నారు. బీజేపీతో ఒప్పందంలో భాగంగా నే అసెంబ్లీకి వచ్చిన

2లో



బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీల

## ముచ్చటే లేదు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే బడ్జెట్‌పై మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. తాజాగా మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంపై అనవసరపు విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.

**భట్టి రాజీనామా చేస్తావా..?**

ఈ సందర్భంగా బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పలు విషయాలపై హరీశ్‌రావు భట్టికి సవాల్ విసిరారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. భూముల

2లో

హైదరాబాద్‌లో పడకేసిన

## పారిశుధ్యం

**ఎక్కడ చూసినా చెత్తకుప్పల దర్శనం: కెటిఆర్**



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్‌లో ఎక్కడా చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సుమారు 1000 స్వచ్ఛ ఆటోలు పనిచేయడం లేదన్నారు. బస్తీలు, కాలనీల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని చెప్పారు. డెంగీ, మలేరియా, అతిసారం వంటి సీజనల్ వ్యాధులతో ప్రజలు అవస్థలుపడుతున్నారని వెల్లడించారు. చెత్త తరలింపు కేవలం కాగితాల్లో మాత్రమే కనిపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేయర్, అధికారుల ఆకస్మిక పర్యటనలు లేకపోవడంతో పారిశుధ్య నిర్వహణ గాడితప్పుతున్నదని చెప్పారు. పర్యవేక్షించాల్సిన పార్ట్-టైం మున్సిపల్ మంత్రేమో ఎమ్మెల్యేల కొనుగోళ్లు, ఢిల్లీ చక్కర్లలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పౌరుల ఆరోగ్యాలు కాపాడాలని ప్రభుత్వానికి సూచించారు.

## ములుగు జిల్లాలో భారీ వర్షాలు - చెట్టు కూలి వ్యక్తి మృతి

ములుగు,తెలంగాణ ముచ్చట్లు : ములుగు జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు చెరువులు, కుంటలు మత్తడి దుంకుతున్నాయి.వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలుచోట్లచెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తాజాగా జిల్లాలోని ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి వద్ద గల 163వ జాతీయ రహదారిపై భారీ వృక్షంకూలింది. ఈ ప్రమాదంలో చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన జహంగీర్ అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపినవివరాలుఇలాఉన్నాయి.జహంగీర్ తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా బోయిన పల్లి వద్దకు రాగానే ఒక్కసారిగా భారీ వృక్షం కూలి తన మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమా చారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, రోడ్డుకు అడ్డంగా చెట్టు విరిగిపడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

భూమిలేని కూలీలకు

## ఏటా 12 వేల సాయం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో భూమిలేని గ్రామీణ ప్రజానీకం ఎక్కువగా రైతు కూలీలుగా జీవనం గడుపుతోందని, వారికి ఎలాంటి ఆర్థిక భద్రత లేకపోవడంతో పనిదొరకని రోజుల్లో పస్తులు ఉండాల్సి వస్తున్నదని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అసెంబ్లీలో వార్షిక బడ్జెట్

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక




# సంపాదకీయం

## బిజెపి కుత్సిత రాజకీయాలు !

రాజకీయాల్లో బుకాయింపులు, బెదరింపులు..ఎదురుదాడులు సర్వసాధారణమయ్యాయి. ఈ మధ్య ఇవి మరీ ఎక్కువయ్యాయి. బడ్జెట్ నిర్లక్ష్యంపై తెలంగాణ అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ సందర్భంగా అనేక విషయాలు గమనించవచ్చు. ప్రధానంగా బిజెపి ఈ విషయంలో తన దురుసుతనాన్ని ప్రదర్శించింది. అసెంబ్లీలో బిజెపి పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభలో నిర్మలా సీతారామన్‌లు చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇలాంటి నేతలను ఎన్నుకున్నందుకు సిగ్గుపడాలి. బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయా లేదా అన్నది ప్రధాన అంశం. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఖుల్లంఖుల్లాగా తేలింది.. బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణకు కేటాయింపులు జరిగిన దాఖలాలు లేవు. ఈ విషయంపై మాట్లాడుకోవడంలో తప్పు లేదు. అసెబ్లీలో చర్చించుకోవడంలోనూ తప్పులేదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. కాంగ్రెస్, బిజెపిలకు మధ్యనో లేదా, బిఆర్ఎస్ కాంగ్రెస్‌కు మధ్య వ్యవహారమో కాదు. ఇది నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఈ విషయంలో పార్టీల నేతలతంతా జావాబుదారీగా ఉండాల్సిందే. బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మొదటి నుంచి తెలంగాణ పట్ల కక్ష చూపిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కుర్చీని కాపాడుకునే విధంగా ఈ బడ్జెట్ ఉంని, బీహార్, ఎపిలను మాత్రమే ప్రధాని పట్టించు కున్నారని, ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదని సిఎం రేవంత్ విమర్శించారు. ఇండియా కూటమి నేతలు కూడా ఇదే విషయమై ఆందోళన చేశారు. రాష్ట్ర ఏర్పాటును అవమానించిన ప్రధాని మోడీ మొదటి నుంచి రాష్ట్రంపై కక్ష చూపిస్తున్నారని సిఎం రేవతం మండిపడడంలో తప్పులేదు. రాష్ట్ర మంత్రులతో కలిసి ఇప్పటికే 18 సార్లు కేంద్రాన్ని కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి న్యాయం చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. 41లక్షల కోట్ల బడ్జెట్‌ను కేవలం ఎన్డీఏ మిత్ర పక్ష రాష్ట్రాలకే దోచిపెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంలో తప్పులేదు. అయితే దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చాలా అపహాస్యంగా ఉన్నాయి. ఢిల్లీకి వచ్చింది మాకోసం కాదు..కాంగ్రెస్ పెద్దలను కలవడానికే అని ఎద్దేవా చేయడం ఆయన సంకుచిత రాజకీయాలను బయటపెట్టింది. నిజానికి కేటాయింపులు జరిగాయని ఇప్పటికీ కేంద్రమంత్రి చెప్పలేక పోతున్నారు. జరిగితే ఎక్కడ ఎంతమొత్తం పెట్టారో చెప్పాలి. కానీ అలా చెప్పకుండా ఎదురుదాడికి దిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక కేంద్రంపై విమర్శలు చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడంలో తమ ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. కేసీఆర్ ఎలాగైతే వ్యవహరించారో అదే తరహాలో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలోనే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తుండటం తెలంగాణ ప్రజల దురదృష్టమని తనదైన రాజకీయ విశ్లేషణ ఇచ్చుకున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు తెలంగాణ ప్రజలందరినీ అవమానిం చేలా ఉందని కూడా మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పించన్లు లేవు సరికదా పాత పింఛన్లు కూడా ఇవ్వడం లేదని ఓ నిట్టూర్పు విడిచారు. ఎన్ని హామీలిచ్చారు..? ఏం చేశారో చెప్పమంటే చేతకాదు కానీ బడ్జెట్ పేరు చెప్పి అసెంబ్లీలో తీర్మానం పెడతారా? అని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా కిషన్ రెడ్డి తన అక్కసునంతా ఇలా వెళ్లగక్కారు. అసలు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారా లేదా అన్నదానికి మాత్రం సమాధానం చెప్పలేకపోయారు. బయ్యారం ఉక్కు విషయంలో అక్కడ లభించే ఐరన్ ఓర్ నాణ్యత అంత బాగాలేదని నిపుణులు చెప్పారని మెల్లగా సెలవిచ్చారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దేశ భవిష్యత్తుకు సంబంధించిన అనేక రకాల కార్యక్రమాలను పొందుపర్చారని అన్నారు. నిజాంగా రోగమొకటి అయితే మందు మరోటి అన్నట్లుగా కిషన్ రెడ్డి సమాధానం ఉంది. ఇలాంటి సమాధానాలతో ప్రజలను మభ్యపెట్ట లేమని కేంద్రమంత్రి గుర్తించివుంటే బాగుండేది. ఇక అసెంబ్లీలో పార్టీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అయితే తీర్మానం తప్పని, వాకౌట్ చేశారు. అసెంబ్లీలో చర్చ పెట్టి తీర్మానాలు చేయడం తప్పని అన్నారు. పార్టీ ఆదేశాలతో ఆయన కూడా నిజాలు మాట్లాడలేక పోయారు. కేటాయింపులపై నిర్మలా సీతారామన్ కూడా తన అక్కసు వెళ్లగక్కారు. బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ఎలా ప్రస్తావిస్తామన్న కొత్త వాదనను ప్రకటించారు. బడ్జెట్ అనేది అంకెల కూర్పు లేదా కేంద్ర ప్రభుత్వ శాఖల వారీ కేటాయింపుల వ్యవహారం మాత్రమే కాదు. అది కేంద్ర ప్రభుత్వ వ్యవహారశైలికి, భవిష్యత్ దార్శనికతకు సంకేతం. ఆ రకంగా రాబోయే ఐదేళ్లు తెలంగాణ పట్ల మోదీ ప్రభుత్వ తీరు ఎలా ఉంటుందనడానికి ఈ బడ్జెట్ ద్వారా స్పష్టం అయ్యింది. బడ్జెట్ అనంతరం జరిగిన చర్చల్లో బీజేపీ నాయకుల వాదన అత్యంత పేలవంగా ఉంది. ఈ బడ్జెట్ రాష్ట్రాల వారీ కేటాయింపులు కాదు,శాఖల వారి కేటాయింపులు అని సమర్థించుకోవడం దాటవేత వ్యవహారంగా చూడాలి. తెలంగాణ గురించి అడిగితే డొంక తిరుగుడు సమాధానం చెప్పడం దారుణం కాక మరోటి కాదు. విభజన చట్టం గురించి ప్రస్తావిస్తూ ఏపీ గురించి మాట్లాడిన కేంద్ర ఆర్థికమంత్రి తెలంగాణ వెనుకబడిన ప్రాంతాల గురించి ఎందుకు మాట్లాడలేదంటే సమాధానం రాదు.

# ఫిరాయింపు ఎమ్మెల్యలేపై హైకోర్టులో విచారణ

## మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదును స్పీకర్ స్వీకరించాలని ఆదేశం

హైదరాబాద్,జూలై25తెలంగాణ ముచ్చట్లు : ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు అంశంపై తెలంగాణ హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకో వాలంటూ చేసిన ఫిర్యాదును స్పీకర్ తీసుకోలేదని భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ తన ఫిర్యాదును స్వీకరించేలా ఆదేశించాలని కోర్టును కోరారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను తీసుకోవాలని, పిటిషనర్‌కు ధ్రువీకరణ రశీదు ఇవ్వాలని స్పీకర్ కార్యాలయాన్ని హైకోర్టు ఆదేశించింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై దాఖలు చేసిన పిటిషన్‌లపైనా విచారణ జరిగింది. స్పీకర్ నిర్ణయం తీసుకోక ముందే పిటిషనర్లు కోర్టుకు వచ్చారని ఏజీ తెలిపారు. స్పీకర్ ఇండిపెండెంట్ ట్రైబ్యునల్ అని.. కోర్టుల జోక్యం ఉండదన్నారు. గతంలో సుప్రీంకోర్టు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందని ఏజీ తెలిపారు. 3 నెలలైనా స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న వాదన సరైంది కాదన్నారు. వివాదం కోర్టులో ఉన్నందున స్పీకర్.. పిటిషన్లను పరిశీలించలేదని ఏజీ వివరించారు. స్పీకర్ కోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తూ ఉండొచ్చన్నారు. తదుపరి విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది.

# బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీల ముచ్చటే లేదు

అమ్మకానికి రంగం సిద్ధం చేశారని బడ్జెట్ చూస్తే అర్థమవుతోందని చెప్పారు. వైద్య శాఖలో 30వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారని.. గత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదని భట్టి ఎలా అంటారని ప్రశ్నించారు. 'నీ మాటలకు కట్టుబడతావా..? నువ్వైనా రాజీనామా చేస్తావా.. నేనైనా రాజీనామా చేస్తా. మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర బడ్జెట్ గురించి మాట్లాడారు. కేటీఆర్ మాట్లాడితే మా పార్టీ మాట్లాడినట్లే. రాష్ట్ర బడ్జెట్ చూస్తే ఆత్మస్తుతి పరనిందలా ఉంది. బడ్జెట్ అన్నివర్గాలను నిరాశ పరిచింది. ఎన్నికలప్పుడు గ్యారంటీల గారడి బడ్జెట్‌లో అంకెల గారడి చేశారు. 6 గ్యారంటీల ముచ్చట లేదు. ప్రజలను బురిడీ కొట్టించేందుకు భట్టి గట్టి ప్రయత్నం చేశారు. ఇది దశా దిశా లేని బడ్జెట్. బడ్జెట్ అప్పుల్లో గత ప్రభుత్వం కంటే రూ.17వేల కోట్లు ఎక్కువ చూపించారు. మేనిఫెస్టోను కాంగ్రెస్ మరిచిపోయింది" అని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బడ్జెట్ నిరాశ పర్చింది**

"రూ.2, 500 కోసం ఎదురు చూస్తున్న మహిళలను బడ్జెట్ నిరాశ పరిచింది. అవ్వ, తాతలకు రూ. 4వేల ఆసరా పెన్షన్ ఏమైంది..?. బడ్జెట్‌లో ఎందుకు పెట్టలేదు...? మాది పేదల ప్రభుత్వం అని చెప్పుకునే అర్హతనే మీకు లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తాం అన్నారు. ఏమైంది..?రేషన్ కార్డుల ప్రస్తావన లేదు. ఎప్పటి నుంచి ఇస్తారు..? ఉద్యోగ నియామకాలు ఎప్పటి నుంచి చేస్తారు....? ఆటో కార్మికులకు రూ.12వేలు ఇస్తామన్నారు. వారిని బడ్జెట్ నిరాశ పరిచింది. చేనేతకు బడ్జెట్‌లో గుండు సున్నా. హైదరాబాద్‌లో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పొగిడారు. హైదరాబాద్ అభివృద్ధి రజినీకాంత్‌కు అర్థమైంది. కానీ కాంగ్రెస్ గజినీలకు అర్థం కావడం లేదు. హైదరాబాద్‌ను 13వ స్థానం నుంచి నవంబర్ వన్ స్థానానికి తీసుకువచ్చాం. పంజాబ్‌ను మించి వరి ధాన్యం పండించే స్థాయికి ఎదిగామని అంటే కేసీఆర్ ఘనత కాదా..? రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తారని నమ్మాం. రూ.15, 470 కోట్లు మాత్రమే రుణమాఫీకి కేటాయించారు" అని హరీశ్‌రావు తెలిపారు.

**రుణమాఫీ ఎలా చేస్తారు..?**

"మరి ఏకకాలంలో రుణమాఫీ ఎలా చేస్తారు..? రైతు భరోసా విధి విధానాలు అని కోత పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయి. వీటన్నింటిపై బడ్జెట్ ప్రసంగంలో నిలదీస్తాం. ఇరిగేషన్‌కు కేటాయింపులు తగ్గాయి. దళిత బంధు ప్రస్తావన లేదు. గిరిజన బంధు ఊసే లేదు. ఈ ఏడాది కొత్త పెన్షన్ ఇవ్వరు, రూ.4వేలకు పెంచరని తేలిపోయింది. పీఆర్సీ, 5 డీఏల ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. ఉద్యోగులను కూడా మోసం చేసింది. ఎక్సైజ్ రాబడిని పెంచుతామని బడ్జెట్‌లో చెప్పారు. తాగుబోతుల తెలంగాణ చేస్తారా" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

కూడా అంటూ ప్రకటించారు. జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. అసమానతలు లేని సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ ఏడాదిలోనే రైతు కూలీలకు రూ.12వేలు అందించే బృహత్తర కార్యక్రమం చేపడతాం అని అన్నారు. పీఎం ఫసల్ బీమా యోజనలో చేరాలని నిర్ణయించాం. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తాం. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. ఆయిల్‌పామ్ రైతులకు అవసరమైన సాయం అందిస్తాం. 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో ఆ పంట సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 77,857 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరగ్గా.. 23,131 ఎకరాలకు అనుమతులిచ్చాం' అని భట్టి విక్రమార్క చెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దిష్ట విధానం లేదు

దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అన్నారు. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు' అని కేసీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. . రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. తాము ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మత్స్యకారులకు భరోసా లేదని గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా మూసివేసినట్లు కనిపిస్తోందని అన్నారు. దళిత బంధు ప్రస్తావన లేదని తెలిపారు. ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమల సంగతి ఏంటని ప్రశ్నించారు. రైతులను వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆయారంగాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటు న్నారో విధివిధానాలు లేవన్నారు. ఉన్న పథకాలను మూసివేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓడిన తర్వాత.. ప్రతిపక్ష నేత హోదాలో బ్జడెట్ సమావేశానికి హాజరైన కేసీఆర్.. మీడియా కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడి.. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు.




# చిట్టీల పేరుతో ప్రభుత్వ ఉద్యోగి ఘరానా మోసం

## బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు

హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :పది మందికి పాఠాలు బోధించి విద్యార్థులను సన్మార్గంలో పెట్టి పలువురికి ఆదర్శంగా ఉండాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మోసాలకు పాల్పడుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ చిట్టీల వ్యాపారం కొనసాగిస్తూ మోసాలకు పాల్పడుతున్న ప్రభుత్వ ఉద్యోగిపై బాదితుల ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నందు చేసినట్లు ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు. ఇన్ స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే హనుమకొండ రాంనగర్ కు చెందిన కామ మాధవి 2011 నుంచి 2021 వరకు హసన్ పర్తి మండలం మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేసింది. ఆమె పని చేస్తున్న కాలంలోనే ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన అమ్మ కృష్ణను లక్ష్మీ సాయి చిట్స్ అనే పేరుతో చిట్టి వేయించుకొని మోసానికి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు. అంతే కాకుండా ఆమె వద్ద చిట్టి వేస్తే ఒక నెల (చివరి నెల) డబ్బులు కట్టనవసరం లేదని మంచి లాభంతో చిట్టి డబ్బులు ఇస్తానని నమ్మబలికి నెలకు రూ.12,500 చొప్పున మొత్తం 22 నెలల పాటు రూ.2.75 లక్షలు అన్ లైన్ పెమెంట్ ద్వారా మాధవి ఆమె అసిస్టెంట్ వెంకట్ కు చెల్లించినట్లు బాధితుడు తెలిపాడు. చిట్టి కమిట్ మెంట్ ప్రకారం జూన్ 2023 నాటికి రూ.3.95 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు తిరిగి చెల్లించ కుండా మోసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మాధవితో పాటు ఆమె అసిస్టెంట్ వెంకట్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు చిట్టి పేరుతో మోసానికి పాల్పడిన నిందితురాలు ప్రస్తుతం దామెర ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న కామ మాధవి, ఆమె అసిస్టెంట్ వెంకట్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు.

# భూమిలేని కూలీలకు ఏటా 12 వేల సాయం

ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి సొంత భూములు లేవని, దాంతో వాళు రైతు కూలీలుగా జీవనం గడుపుతున్నారని ఆర్థిక మంత్రి చెప్పారు. వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అందుకే భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సాయాన్ని ఈ సంవత్సరమే ప్రారంభిస్తామని చెప్పారు.

# బడ్జెట్‌పై కెసిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గు

మొదటి రోజే రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ మెప్పు కోసమే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారన్నారు. 6 నెలల తరువాత అసెంబ్లీ సమావేశాలకు రావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. అదికూడా బిజెపి ఆదేశిస్తేనే అసెంబ్లీకి వచ్చారని అన్నారు. 'ఎన్నడూ లేని విధంగా ఈ రోజు కేసీఆర్ మీడియా పాయింట్‌కి వచ్చారని అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు. తొందర్లోనే కోర్టు బోన్‌లోకి వస్తారు. కేసీఆర్ ఊహల్లో బతికారు. ఇంకా నేనే రాజు అనుకుంటున్నారు. మీరు పెట్టిన బడ్జెట్ ఎవరికి ఉపయోగ పడలేదు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ తెచ్చుకుంది. కానీ గత ప్రభుత్వం నీళ్ళు ఇవ్వలేదు.. నిధులూ ఇవ్వలేదు.. ఇంక నియామకాల ఊసే అస్సలు లేదు. అప్పులు చేసి తెలంగాణ ప్రజల జీవితాలపై వేశారు.' అని ఎమ్మెల్యే వంశీ కృష్ణ ఫైర్ అయ్యారు. వాస్తవానికి బ్జడెట్ దగ్గర ఉందని నారాయణఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అన్నారు. అందుకే ప్రతిపక్షానికి మింగుడు పడటం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు గంగలో కలిపారు. లక్ష రూపాయల రుణమాఫీ ఇప్పటికే చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కింది. ఇప్పటికి పెండింగ్ బిల్లులు రావడం లేదని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి అంకెల రూపంలో బడ్జెట్ పెట్టకుండా.. అన్ని శాఖలకు కేటాయింపులు చేపట్టారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఒక్కో రంగానికి ఎన్ని డబ్బులు కేటాయిస్తున్నం అనేది విపులంగా వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు జరగాలని కేటాయింపులు చేయడం జరిగింది. గత బడ్జెట్‌లో కన్నా వైద్య విద్య కోసం ఎక్కువ కేటాయింపులు చేశారు. రూ. 9 వేల కోట్లు పైచిలుకు బడ్జెట్ పెట్టి.. వైద్య విద్యకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తుంది. బడ్జెట్ ను తులనాడే విధంగా కేసీఆర్ మాట్లాడారు. గత బడ్జెట్ పేపర్లకు పరిమితం అయ్యింది. కేసీఆర్ ఇంకాఊహల్లో ఉండకుండాబడ్జెట్‌ను ఆహ్వానించాలన్నారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసంక్షేమం బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# పెద్దమందడిలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు :** పెద్దమందడి మండలం మోజెర్ల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కావలి తిరుపతయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు ఏ సీతారాములు గారు విచ్చేసినారు ఈ యొక్క సమావేశంలో మూడు తీర్మానాలు చేయడం జరిగింది ఇట్టి తీర్మానంలో మొదటిది కేంద్ర బడ్జెట్ నిర్మల సీతారామన్ గారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు ఈ బడ్జెట్ను కార్యవర్గం ఆమోదించింది రెండవది లోకల్ బాడీ ఎలక్షన్ లపై చర్చించడం జరిగింది మూడవది అగ్రికల్చర్ మీద చర్చించడం జరిగింది ప్రాజెక్టుల మీద కే ఎల్ ఐ గాని శంకర సముద్రం గానీ శంకర సముద్రం గాని ఏ ఏ గ్రామాలకు నీరు పారుతుంది ఏ ఏ గ్రామాలకు నీరు పారడం లేదని చర్చించడం జరిగింది తరువాత కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు పెద్దపీట వేసినందుకు మరియు రైతులకు పెద్దపీట వేసినందుకు అదేవిధంగా ఎన్ హెచ్ 44 రోడ్డు విస్తరణ 12 లైన్లకు విస్తరించి హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు ఇండస్ట్రియల్ క్యారిడార్గా ప్రకటించినందుకు గౌరవ ప్రధానమంత్రి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్త కాపు శివారెడ్డి గారు చెన్నయ్య గారు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ గారు జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు బాబన్నగారు ప్రధాన కార్యదర్శి చిన్నగుంట రాములు కార్యదర్శి రవి గారు ఓబీసీ మోర్చా అధ్యక్షులు రవి గారు సీనియర్ నాయకులు రామ్ నరేష్ గారు విష్ణు గారు శంకర్ గారు ధర్మ గారు బూత్ అధ్యక్షులు అశ్విని మహేష్ గారు కర్ణాకర్ గారు కోశాధికారి సురేందర్ గారు రవి గారు సర్వేశ్వర్ రెడ్డి గారు శంకర్ గారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్గిల్ వార్ సిల్వర్ జూబ్లీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

## - మాజీ సైనికుల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి: కార్గిల్ వార్ సిల్వర్ జూబ్లీ దినోత్సవాన్ని నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో ఘనంగా నిర్వహిద్దామని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. 3 మే1999 నుంచి 26 జూలై 1999 మధ్యకాలంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి చొర బడిన ఉగ్రవాదులను భారత సైనికులు వీరోచితంగా పోరాడి ఎంతోమంది వీర మరణం చెంది, మరెంతో మంది తీవ్ర గాయాల పాలై చివరికి భారతదేశం నుంచి ఉగ్రవాదులు, తీవ్రవాదులను తుదముట్టించి వెనక్కి పంపిన దినంగా పాటిస్తూ వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా కార్గిల్ వార్ దినోత్సవాన్ని ప్రతి ఏటా మాజీ సైనికులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. కార్గిల్ వార్ జరిగి 25 సంవత్సరాలు గడుస్తుండడంతో ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిపేందుకు మాజీ సైనికులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన మాజీ సైనికులు ఉదయం 10:30 గంటలకు రాజీవ్ చౌక్ కు చేరుకొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇన్స్పైర్ మానక్ ప్రచార గోడ పత్రులను

# ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పాఠశాల స్థాయి విద్యార్థులలో వైజ్ఞానిక సాంకేతిక అంశాలపై ఆసక్తిని పెంచడం, విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు పెంపొందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఇన్స్పైర్ మానక్" అవార్డులను అందజేస్తుందని, విద్యార్థుల ఆలోచనలకు ఇది ఒక వేదికగా వుంటుందని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఇన్స్పైర్ మానక్ కు సంబంధించిన ప్రచార గోడ పత్రులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదివే 6 -10వ తరగతి విద్యార్థుల నుంచి తప్పనిసరిగా ఐదు నామినేషన్లు పంపించి, విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గణిత, సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2024-25 సంవత్సరానికి గాను, "ఇన్స్పైర్ మానక్" అవార్డులకు జిల్లాలోని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, విద్యార్థులు తమ సృజనాత్మకమైన ప్రాజెక్టులను ఆన్లైన్లో నమోదుచేయడానికి గాను ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్స్ కచ్చితంగా ఏర్పాటుచేసి విద్యార్థుల యొక్క ఆలోచన ఆధారంగా, వాటిలో ఐదు అత్యున్నతమైన ప్రాజెక్టు ఆలోచనలు ఎంపికచేసి సెప్టెంబర్ 15 తేదీ వరకు విద్యార్థుల ప్రాజెక్ట్ వివరాలను %షష.ఱఅంజూఱతీముఘుతీసం-సర్-స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ పాఠశాల లాగిన్ ద్వారా గడువు తేదీలోపు (15సెప్టెంబర్, 2024) నమోదు చేయాలని ఆయన తెలిపారు. అవార్డుకు ఎంపికైన ప్రతి విద్యార్థి ప్రదర్శనలో తమ ప్రాజెక్టు తయారికిగాను పదివేల రూపాయలు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా జాతీయస్థాయికి ఎంపిక అయినట్లయితే 20 వేల రూపాయల వరకు ప్రాజెక్టును మెరుగుపర్చుటకు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ నిధులను కేటాయిస్తుందని కలెక్టర్ అన్నారు. ఇన్స్పైర్-మనాక్ అవార్డ్ ఆన్లైన్లో నమోదు చేసే విషయంలో సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్ ను 9440354528 చరవాణి ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సైన్స్ అధికారి జగదీశ్వర్, ఇన్స్పైర్-మనాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకమే బ్యాంకుల అభివృద్ధికి మూలం

## -కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** బ్యాంకింగ్ రంగంలో రాణించాలంటే కస్టమర్లకు సరైన సమయంలో సహాయ సహకారాలు అందించాలని కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర అన్నారు. గురువారం కెనరా బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వారోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మన బ్యాంకుపై నమ్మకంతో వచ్చిన ప్రతి కస్టమర్ మనకి దేవుడు లాంటి వారని, వారి మన్నలను మనం పొందిన నాడే బ్యాంకు పురోభివృద్ధికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నేడు సమాజంలో అనేక రకాల బ్యాంకులు వస్తున్నాయని కొన్ని నిలతొక్కుకుంటే మరికొన్ని కనుమరుగవుతున్న సంగతి మనం చూస్తున్నామన్నారు. ఖమ్మం మెయిన్ బ్రాంచ్ నందు ఉద్యోగులు, సిబ్బంది నిత్యం కస్టమర్లకు తగు సహాయ సహకారాలు అందించడం వలన మాత్రమే 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామన్నారు. ఏజీఎం మాధవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ఖమ్మం అత్యంత పెద్ద నగరం అని ఇక్కడ వ్యాపారులు కానీ, కార్మికులు కానీ, రైతులు కానీ చాలా నమ్మకంతో బ్యాంకులకు వస్తారన్నారు. తాను వారంలో ఒక రోజైనా ఈ బ్యాంకుకు వస్తానని ఇక్కడ సిబ్బంది ఖాతాదారులతో ఎంతో మెలకువగా ఉంటారని, ఖాతాదారులు సైతం ఈ బ్యాంకు తమ బ్యాంకు అనే విధంగా సిబ్బంది ప్రవర్తిస్తారని అన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది పనితీరు వారు ఖాతాదారులతో పెట్టుకునే సంబంధాలు బ్యాంకుల అభివృద్ధికి నిచ్చెనల పనిచేస్తాయి అన్నారు. కార్యక్రమంకు ముందు కొన్ని దశాబ్దాలుగా బ్యాంకులో ఖాతాను ప్రారంభించి నేటి వరకు ఎన్ని బ్యాంకులు వచ్చినప్పటికీ ఇదే బ్యాంకులో కొనసాగుతూ ఉన్న అనేక మందికి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ సందర్భంగా సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ పడయ్య, హీరేమత్, సీనియర్ మేనేజర్లు రమ్యరెడ్డి, జి నాగేశ్వరరావు, విజయ చంద్, ఆర్ వెంకటేష్, మేనేజర్లు ఎర్రయ్య, బి రాజు, రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేటలో అంబర్ ప్యాకెట్ల స్వాధీనం

**కాజీపేట తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఉత్తర్వుల మేరకు కాజీపేట పోలీసులు స్థానిక కిరాణా దుకాణంలో ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి ఎస్ఐలు శివకృష్ణ,, లవన్ కుమార్ ల బృందం గురువారం తనిఖీలు నిర్వహించారు. కాజీపేట లోని శివాలయం వీధిలో ఉన్న ఏబిసి కిరాణం షాప్ ముందు ఉన్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా అందులో 17 వేల రూపాయల విలువ గల ఆర్ఆర్, టొబాకో అంబర్ ప్యాకెట్లను ఉన్నట్లు కనుగొన్నారు. ఆ షాప్ ఓనర్ అయిన గౌరీశెట్టి విజయ్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని షాపు ఓనర్ ని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని పోలీస్ లు తెలిపారు.




# ఆదర్శ పాఠశాలలో సాంస్కృతిక సంబరాలు

**తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన సాహిత్య సాంస్కృతిక క్లబ్ (సమూహము) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న శిక్షా సప్తహ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శిక్ష సప్తహ కార్యక్రమం ఇన్చార్జ్ కందగట్ల గణేష్ తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సాహిత్య సాంస్కృతిక క్లబ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ మహేందర్, నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపల్ డి శ్రీకాంత్ హాజరయి మాట్లాడుతూ... శిక్షా సప్తహ కార్యక్రమ ఉద్దేశ లక్ష్యాలు వివరిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం విద్యాశాఖ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాటలు పాడి అలరించిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల కోసం ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడాలి

## జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్

**(తెలంగాణ ముచ్చట్లు నూగురు వెంకటాపురం ములుగు జిల్లా)..**

మండలంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో జిఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం జి ఎస్ పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర మాట్లాడుతూ రాష్ట్రాల విభజన వల్ల ఆదివాసీల ప్రముఖ ఆదివాసులు ప్రాంతంగా గుర్తించి ఉందని అన్నారు. విభజన వలన భద్రాచలం డివిజన్ లోనే ఆదివాసి భూభాగం మొత్తం ముక్కలు చెక్కలుగా విరిగిపోయాయని ఆయన మండిపడ్డారు. భద్రాచలం డివిజను తొలుత పార్లమెంటు చట్టంలో ఆంధ్రకు కేటాయించారని అదేవిధంగా గతంలో భద్రాచలం ఎస్టీ పార్లమెంటు నియోజకవర్గం ఉండేదని తెలిపారు. భద్రాచలం పార్లమెంటును మహబూబాబాద్ కు తరలిస్తుంటే ఏ రాజకీయ పార్టీలు ఎందుకు మాట్లాడలేదని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం బంజారా సామాజిక వర్గానికి ఆకట్టుకునేందుకు కొత్తగూడెం కేంద్రంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఈ దేశంలోనే అన్ని వర్గాల కంటే ఆదిమ జాతిలే వెనుకబడిపోయాయని ఐక్యరాజ్యసమితి సైతం స్పష్టం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిమా జాతుల్ని గోండ్వానా భూభాగంలో విద్య రంగంలో ముందుకు రాణించేందుకు భద్రాచలం కేంద్రంగా ఆదివాసి నాయకళాశాల కోసం ఆదివాసి యువత ఉద్యమించాల్సిందే అవసరం ఎంతైనా ఉందని ఆయన ఆదివాసి యువతకు పిలుపునిచ్చారు.

# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్







**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** నారాయణపేట జిల్లాలోని మక్తల్, మరికల్, నారాయణపేట లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని నారాయణా పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాత్రి సమయంలో ప్రజలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఒంటిగంట నుండి నాలుగు గంటల మధ్యలో దొంగతనాలు చేసి దొరికిన సొమ్ముతో జల్సాలు చేస్తూ, పేకాట ఆడుతూ, షార్ట్ ఫిలిం తీస్తూ, డబ్బులు అయిపోయాక మళ్ళీ దొంగతనాలకు పాల్పడుతున్నడని అన్నారు. నిందితుడు పోలాకి అప్పలనాయుడు అలియాస్ నాయుడు తండ్రి లేట్ అమ్మన్న నాయుడు వయస్సు 43 సంవత్సరాలు వృత్తి కారు డ్రైవింగ్, చేపనపేట గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిందితుడాని తెలిపారు. నిందితుడు తేది:04.05.2024 తేదీన మరికల్లో, నారాయణపేటలో 7.07.2024, 8.07.2024 తేదీన మక్తల్లో మండలంలోని సంఘం బండ ద్వారకా నగర్ లో అర్ధరాత్రి చౌరికి పాల్పడ్డాడని. నిందితుడు దొంగతనాలు చేయడానికి ఇంట్లోని చిన్న చిన్న వస్తువులను ఉపయోగిస్తూ తాళాలను సులువుగా ఓపెన్ చేస్తూ చోరీలకు పాల్పడేవాడని అన్నారు. ఈరోజు ఉదయం మక్తల్ పట్టణ శివారులో వాహనాల తనిఖీల్లో నిందితుని పట్టుకోవడం జరిగిందని అన్నారు. నిందితుడు దొంగతనాలు మరియు చోరీలకు పేరు మోసిన నేరస్థుడు అతడు గతంలో హైదరాబాదు, రాచకొండ, సైబరాబాద్ ప్రాంతాల్లో పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా జైల్లో శిక్ష అనుభవించి 2021లో జైల్ నుండి బయటికి వచ్చిన తర్వాత మళ్లీ చోరీలకు పాల్పడుతూ ఐదు నెలల వ్యవధిలో మక్తల్, మరికల్, నారాయణపేటలో పట్టణాల్లో 06 చోరీలు చేసి భారీగా బంగారం, వెండి ఆభరణాలు, కొంత నగదు దోచుకెళ్లినట్లు నిందితుడు అంగీకరించాడని అన్నారు. ఈ 06 కేసులలో 75.1 తులాల బంగారం, 35 తులాల వెండి వస్తులు, రూ. 4,00,000/- నాలుగు లక్షల నగదు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. డి ఎస్ పి ఎన్ లింగయ్య పర్యవేక్షణలో దొంగతనాల కేసుల్లో నేరస్తుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన మక్తల్, మరికల్ సిఐలు చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, మురళి, కానిస్టేబుల్స్ రవీంద్రనాథ్, తిరుపతి రెడ్డి నరేష్ యాదవ్, అశోక్ కుమార్, శ్రీకాంత్ ఐటికోర్ శ్రీనివాసులు లను ఎస్పీ గారు అభినందించి రివార్డు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

## - డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు
## - హోంశాఖకు బడ్జెట్ లో రూ.9,564 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** రాజధాని హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పేట్రేగిపోతున్న గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇటీవల సినీ పరిశ్రమకు కూడా కీలక సూచనలు సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా బడ్జెట్ లోనూ దీన్ని ప్రధానంగా ప్రస్తావించారు. యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల కట్టడి, శాంతి భద్రతల కోసం హోం శాఖకు బడ్జెట్ లో రూ. 9,564 కోట్లు కేటాయించింది. మాదక ద్రవ్యాల వినియోగం చాలా ప్రమాదకరం. యువత దీని బారినపడితే దేశ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను ఈ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రవాణా, వినియోగం చేస్తూ పట్టుబడితే వారిని ఉపేక్షించొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. తెలంగాణ మాదకద్రవ్య నిరోధక సంస్థకు తగిన సౌకర్యాలు కల్పించి దాన్ని బలోపేతం చేశాం. విద్యాసంస్థల్లో వీటి కట్టడికి యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి.. 4,137 మంది విద్యార్థులను యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా నియమించాం. మాదక ద్రవ్యాల వల్ల జరిగే హానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖుల సహకారం తీసుకుంటున్నాం. వీటికి సంబంధించిన కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాం అని ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. మరోవైపు నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాలపైనా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ విషయాన్ని కూడా మంత్రి భట్టి బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో అవసరం. అభద్రతా వాతావరణంలో పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపించవు. ఈ మధ్య వైట్ కాలర్, సైబర్ నేరాలు పోలీసు వ్యవస్థకు సవాల్‌గా మారుతున్నాయి. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ విభాగానికి అవసరమైన వాహనాలు అందించాం. ఆధునిక నేర పరిశోధనలో పోలీసులకు శిక్షణ ఇస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో సైబర్ క్రైమ్ ఫిర్యాదులను నమోదు చేసే అవకాశం కల్పించాం. ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదులు చేసేలా వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నంబరుపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. కేంద్రం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణా తరగతులు నిర్వహించాం అని మంత్రి భట్టి వివరించారు.

# అటవీ సంపదను పునరుద్ధరించుకోవాలి

## ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి

నిజామాబాద్,జూలై25**తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వం మొక్కలు పెంచే వన సంరక్షణ పథకాన్ని అమలు చేస్తోంది. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసేలా చూస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపుగా నాలుగు కోట్ల మొక్కలు నాటారు. ఈసారి వ ర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే హరితయజ్ఞంలో భాగస్వాము లైతే హరిత సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. గత హరితహారంలో మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మాత్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిస్తున్నందున నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చాయి.

# 33 రకాల వరి పంటలకు బోనస్

**-సన్నాలను పండించేలా ప్రోత్సాహకాలు**
**-క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లింపు**
**-వ్యవసాయ రంగానికి రూ.72,659 కోట్లు**
**-హార్టికల్చర్‌కు రూ.737 కోట్లు**
**-పశుసంవర్ధక రంగానికి రూ.1980 కోట్లు**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో వరిసాగు విస్తృతంగా జరుగుతున్నదని, కానీ పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధరరాక, పెట్టిన పెట్టుబడి కూడా మిగలక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. 33 రకాల వరి పంటలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. 'తెలంగాణలో వరి సాగు చాలా విస్తృతంగా జరుగుతున్నది. పండిన పంటకు సరైన ధర రాక, పెట్టుబడి కూడా దక్కక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో సన్న రకం వరి ధాన్యాల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించి, వాటిని పండించిన రైతుకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించాలని నిర్ణయించింది. దీనివల్ల సన్న రకం వరి సాగు విస్తీర్ణం పెరిగి, రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 72,659 కోట్లు ప్రతిపాదించారు. అదేవిధంగా హార్టికల్చర్‌కు రూ. 737 కోట్లు, పశు సంవర్ధక రంగానికి రూ. 1980 కోట్లు ప్రతిపాదించారు. రాష్ట్రంలో 12.12 లక్షల ఎకరాలలో ఉద్యాన పంటల సాగు ద్వారా 53.06 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతున్నదని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ఎన్ఎంఈఓ ఓపీ పథకం కింద ఆయిల్ పామ్‌సాగు రైతులకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. 2024-25లో రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్‌గు చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఇప్పటికే 77,857 ఎకరాలకి రిజిస్ట్రేషన్ జరుగగా, 23,131 ఎకరాలకి అనుమతులు కూడా ఇచ్చామన్నారు. వచ్చిన మొత్తం రిజిస్ట్రేషన్లకి ఈ నెలలోనే ప్లాంటేషన్ మరియు డ్రిప్ అనుమతులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పాడిపశువుల పెంపకం గ్రామీణ ప్రజానీకానికి ఎంతో ఆర్థిక పుష్టిని ఇస్తుంది. పాలు, మాంసం, గుడ్లు ప్రజానీకానికి పోషణ అందించడంతో పాటు, అదనపు ఆదాయం ఇస్తాయి. ఇతర అనుబంధ రంగాలైన చేపలు, గొర్రెలు, కోళ్ల పెంపకం ఎంతో మందికి జీవనోపాధికల్పిస్తాయి. ఈ రంగం గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పిస్తూ, అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుంది. పాల ఉత్పత్తి రంగంలో 62 శాతం వాటా చిన్న, సన్నకారు,భూమిలేని పేదలదే. వారు రాష్ట్రంలోని పశుసంపదలో 70 శాతం వాటా పొంది ఉన్నారు. ఈ రంగంలో రాష్ట్రం 326.39 లక్షల పశుసంపదతో దేశంలో ఎనిమిదో స్థానంలో ఉంది. శుసంవర్ధక రంగానికి ఈ బడ్జెట్లో రూ. 1,980 కోట్లు ప్రతిపాదిస్తున్నాం' అని చెప్పారు

# జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద

## 42 గేట్లు ఎత్తి నీటి విడుదల

**మహబూబ్‌నగర్,తెలంగాణ ముచ్చట్లు :** గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 42 గేట్లు ఎత్తివేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2.06 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది.

జలాశయం నుంచి 1.97 లక్షల క్యూక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇందులో స్పిల్‌వే ద్వారా 1.69 లక్షల క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 24,201 క్యూసెక్కులు, నెట్టెంపాడు లిఫ్ట్‌కు 1500 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ఇప్పుడు 316.71 మీటర్ల వద్ద నీరు ఉన్నది. అదేవిధంగా ప్రాజెక్టులో 9.65 టీఎంసీల నీటి నిల్వకుగాను ప్రస్తుతం 6.23 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఇక ఎగువన మహారాష్ట్రలో ఉన్న ఆల్మట్టి నుంచి 2.25 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వస్తున్నది. ఉదయం 10.30 గంటల వరకు అది 2.50 లక్షలకు చేరవచ్చని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దిగువ ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా కర్ణాటకలోని నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి 2.24 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వస్తున్నది. ప్రస్తుతం ప్రాజెక్టులో 26.623 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 33.313 టీఎంసీలు.

## ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక

# తల్లీ కుమారుడు ఆత్మహత్య

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** ఆర్థిక ఇబ్బందులతో తల్లీకుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నగరంలోని చైతన్యపురి పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది.

కొత్తపేటలోని ఎస్ఆర్ కాలనీలో తల్లి గంజి పద్మ (40), కుమారుడు వంశీ (18) అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. పద్మ భర్త శివ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆమె కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో బుధవారం రాత్రి పద్మ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. తల్లి మృతిని తట్టుకోలేక కుమారుడు వంశీ కూడా ఉరివేసుకుని చనిపోయాడు. సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఏపీలోని ఒంగోలుకు చెందిన వీరి కుటుంబం కొన్నేళ్లుగా ఎస్ఆర్ కాలనీలో ఉంటోంది.

# తలసరి ఆదాయంలో మనమే మిన్న

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన బడ్జెట్ ప్రసంగం చేస్తూ.. తలసరి ఆదాయంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర సగటు చాలా ఎక్కువగా ఉందని చెప్పారు. 'ప్రస్తుతం తలసరి ఆదాయంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర సగటు ఎక్కువ. రాష్ట్రంలో తలసరి ఆదాయ సగటు రూ. 3,47,299 ఉంటే.. జాతీయ తలసరి ఆదాయ సగటు కేవలం రూ. 1,83,236గా ఉంది. అంటే జాతీయ తలసరి ఆదాయ సగటుతో పోల్చితే.. రాష్ట్ర తలసరి ఆదాయ సగటు రూ. 1,64,063 ఎక్కువగా ఉన్నది' అని భట్టి విక్రమార్క చెప్పారు. అయితే తలసరి ఆదాయ స్థాయిల్లో జిల్లాల మధ్య తీవ్ర అంతరం ఉన్నదని, రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 9,46,862 ఉంటేవికారాబాద్‌లో రూ. 1,80,241 ఉన్నదని ఆర్థిక మంత్రి చెప్పారు. జిల్లాల మధ్య ఉన్న ఆదాయ అంతరాలను తగ్గించడానికి తాము కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU


## మాచపురంలో సచివాలయంలో గ్రామ సభ నిర్వహించిన ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు






నందవరం మండలం, తెలంగాణ ముచ్చట్లు : నందవరం మండల పరిధిలో మాచాపురం గ్రామం లో సర్పంచ్ పల్దొడ్డీ కిష్టప్ప అధ్యక్షతన, గ్రామ సచివాలయం లో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు, ఏ ఓ సీనియర్ అసెటింట్ కృష్ణమూర్తి, గ్రామ పంచాయితీ సెక్రటరీ పెద్దిరెడ్డి సార్ , వార్డ్ మెంబెర్స్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ, గ్రామంలో అంటూ వ్యాధులు, డెంగ్యూ,మలేరియా, డయేరియా ఇలాంటి వ్యాధులు ప్రబలకుండాచూడాలి అదేవిధంగా మురికి కాలువ లకు బ్లీచింగ్ పౌడర్ వేయించాలి.ఆంగన్ వాడి సెంటర్, ఓవర్ టాంక్స్, కొత్త సచివాలయం ను, డ్రైనేజీ, రోడ్లు, సిసి రోడ్లను పరిశీలించారు.

## పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి విగ్రహాలను పూజిద్దాం



తొండూరు, తెలంగాణ ముచ్చట్లు :పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి విగ్రహాలను పూజిద్దామ ని తొండూరు ఎస్సై లక్ష్మి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించు కునేందుకు ప్రజలు సిద్ధమవుతు న్నారు. ఈనేపథ్యంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్లాస్టిక్, రసాయన వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మట్టి గణపతులను పూజించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు.

## జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా పుల్లలచెరువు అదనపు తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్. పులిహోరను స్వయంగా రుచి చూసిన కలెక్టర్ నాణ్యత లేకపోవడంపై ఆగ్రహం. ప్రతిరోజు వంటలను హెచ్.ఎం. రుచి చూసిన తరువాతే విద్యార్థులకు పెట్టాలని కలెక్టర్ ఆదేశం. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారితో పుస్తకాలు చదివించి విద్యా ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్. డ్రాపౌట్స్ లేకుండా చూడాలని టీచర్లకు ఆదేశం.

# రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం

### -మేలైన వ్యవసాయ పద్ధతులను పాటించండి
### -మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి






ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని ఎస్.ఎన్ తండా గ్రామం నందు వరి పంటపై మేలైన వ్యవసాయ పద్ధతుల్ని అందించాలని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేంద్రీయ పద్ధతి ద్వారా పురుగు మందులు,ఎరువులు వాడాలన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ పద్ధతుల ద్వారా పండించిన పంటను బహిరంగంగా మార్కెట్లో అధిక ధర పలుకుతాయి అని అన్నారు. మేలైన సాగు పద్ధతులతో పంట పండించే రైతు యొక్క ఉత్పత్తులను ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్ పొందే అవకాశం ఉందన్నారు. గ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పై పద్ధతుల ద్వారా వరి పంటను సాగు చేయుటకు పాల్గొనవలేనని తెలియజేశారు. ఇందులో గ్రామ సర్పంచ్,మండల వ్యసాయాధికారి విఏఏ సిద్దాపూర%శీ%, జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.మొక్కజొన్న పంటలో అధిక వర్షాల వల్ల లోతైన పొలాల్లో నీరు నిలిచి ఉన్న మొక్కజొన్న పంటలు గిడసబారి కొంత ఎరుపు రంగులో మారి ఉన్న పొలాల్లో ఈ క్రింది నివారణ చర్యలు పటించవలసిందిగా రైతు సోదరులకు తెలియజేశారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సుధాకర్ రెడ్డి




ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : విద్యార్థు లు కృషి పట్టుదల క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న శిక్షాసప్తాహ్ డే..4 విద్యా వారోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక దినోత్సవం లో పాల్గొని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి సంతోషపడి విద్యార్థులను అభినందించి మూడు వేల రూపాయలు బహుమతిగా ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని,మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి, ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీ బాలాజీ నాయక్,వెంకటాపురం జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు జవహర్ నాయక్,దాదాపీరా,దాసు,శోభన్ బాబు నాయక్, ప్రదీప్ కుమార్, రాజానాయక్,కృష్ణుడు, పుష్పలత, స్నేహలత,సునితా సత్యవాణి,మంజూవాణి, పద్మావతి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### యర్రగొండపాలెంలోని బాలికల, బాలుర సంక్షేమ హాస్టళ్ళకు

# ఎరిక్షన్ బాబు మరో ముందడుగు



తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం అమరా వతి సచివాలయంలోని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు బాల వీరాంజనేయ స్వామి గారిని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిలియర్రగొండ పాలెంలోని బాలికల, బాలుర సంక్షేమ హాస్టళ్ళకు ఎరిక్షన్ బాబు గారు మరో ముందడుగు అమరావతి సచివాలయంలోని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు బాల వీరాంజనేయ స్వామి గారిని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో బాలికల, బాలుర సంక్షేమ హాస్టల్ల విషయంలో కావాల్సిన అదనపు భవనాలు, మరమ్మతులకు త్వరగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరారు.ఈ సందర్భంగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి గారు సానుకూలంగా స్పందించి యర్రగొండపాలెం నియోజకవర్గానికి కావలసిన అదనపు భవనాలు, మరమ్మతులను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు



## జిల్లా కలెక్టర్ ను కలిసిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు

పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : శ్రీ బ్రహ్మపథం స్వామి డాక్టర్ శ్రీ కృష్ణమాచార్యులు పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ లోతేటి ని గురువారం కడప కలెక్టరేట్ లో కలిసి దుశ్యాలువాతో సన్మానించి శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి చిత్ర పటాన్ని బహూకరించి, మొక్కను అందించడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు పేద విద్యార్థులకు 39 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్, నేత్ర సేకరణ, కోవిడ్ విపత్తు లలో ప్రజలకు అందించిన సేవలు తదితర సేవా కార్యక్రమాల గురించి ఆయనకు తెలియజేయడం జరిగింది.

## జ్వాల వీరభద్ర స్వామికి విశేష అభిషేకంజరుగుట



శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు : నంద్యాలజిల్లా. శ్రీశైలం మహా క్షేత్రంలో లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ దేవస్థానం ఆలయం ప్రాంగణంలో ని జ్వాలా వీరభద్ర స్వామికి విశేష అభిషేకం నిర్వహించుట. ఈ వీరభద్ర స్వామి జ్వాలాముకుటముతో పది చేతులతో విశిష్ట అవతారాలతో భక్తులకు దర్శనం ఇస్తాడు. ఈ వీరభద్ర స్వామిని పరివార ఆలయలలో భాగంగా ప్రతినిత్యం పూజలు జరుగుచుండును. ప్రత్యేకంగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషాలు అభిషేకము దేవస్థానం నిర్వహిస్తుంది ఈ అభిషేకాల తరువాత స్వామివారికి విశేష పుస్పార్పణ జరిపించారు.

### పొదిలి మండలంలో నెలకొన్న పలు సమస్యలపై

## మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల



తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా పొదిలి వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలోని వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఆయే జలాలను పొదిలి మండలానికి సరఫరా చేయాలని మంత్రి లోకేష్ ను కోరిన ఎమ్మెల్యే కందులత్రాగు, సాగు నీటి వనరులు లేని పొదిలి మండలానికి దర్శి సాగర్ కాలవ నుండి పొదిలి పెద్ద చెరువుకు సాగర్ జలాలు నింపి పొదిలి ప్రాంతాన్ని సస్యమనం చేయాలని కోరారు.అందుకు స్పందించిన ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆయా సమస్యలు త్వలితగతిన పూర్తిచేసి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కందులకు మంత్రి నారా లోకేష్ భరోసా నిచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





# ఏవో రవిబాబు సేవలుభేష్

## సబ్ కలెక్టర్ విద్యా

కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు : సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఐదు నెలలు డివిజన్ పరిపాలన అధికారిగా కే .రవిబాబు విధులు నిర్వహించారు. ఎక్కడ విధులను నిర్వహించిన ఏవో రవిబాబు గుంటూరు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూసబ్ కలెక్టర్ విద్యాదరి ఏవో రవిబాబు సేవలను కొనీయాడారు.కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఏడూ మండలాల రెవెన్యూ , సర్వే సిబ్బంది,తదితర మండల స్థాయి అధికారులకు,మీడియా మిత్రులకు పేరు పేరునా అభినందనలను తెలియజేశారు.

# వైద్యులు రక్తదానంలో రికార్డ్ బ్రేక్



కావలి, తెలంగాణ ముచ్చట్లు : వైద్యులు రక్తదానంలో రికార్డ్ బ్రేక్ చేసి శభాష్ అనిపించారు. జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాలలో 1273 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆల్టైమ్ రికార్డుగా నిలిచారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి , రెడ్ క్రాస్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యుడు సేవాభావం కలిగి ఉండాలి అని అనేకమంది వైద్యులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. రక్తదానంలో ఆల్ టైం రికార్డ్ సృష్టించిన వైద్యుల బృందానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సచివాలయంలోని ఆయన చాంబర్ లో సన్మానించారు. సేవా భావంతో మరింత చొరవగా ముందుకు దూసుకెళ్లాలంటూ వైద్య బృందాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ అభినందించారు.




# వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిఅందజేత

కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు : పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్ వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో 205, ఏ రీజియన్ చైర్మన్ పర్యటన సందర్భంగా కందుకూరు పట్టణం విక్కిరాలపేట రోడ్డులో సుందరయ్య నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేసి, మొక్కను నాటారు. ఒక ఆర్య వైశ్య చిరు వ్యాపారస్తురాలుకి పెద్ద గొడుగును అందజేశారు. ఒక పేద వైశ్యురాలికి ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, చీరను అందజేసారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 205 ఏ రీజియన్ చైర్మన్ కోటా రాము మాట్లాడుతూ కందుకూరు వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు వారి విద్యాభివృద్ధికి అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.జిల్లా మురళి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటే సేవకు,త్యాగానికి, శౌర్యానికి, దానగుణానికి ప్రతిరూపాలని,శ వాసవి మాత అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరికి ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు(ఎల్ ఐ సి ఏజెంట్), సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీధెళ్ళ కృష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరర్ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, స్కూలు చైర్మన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్




తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా దర్శి విచారణలో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదుదారి పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేయాలి ఎన్ఫోర్స్మెంట్ పెంచి చట్ట వ్యతిరేక/అసాంఘీంక కార్యక్రమాలకు అడ్డుకట్ట వెయ్యాలి గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలి దర్శి సబ్ డివిజన్, దర్శి సర్కిల్ పరిధిలోని తాళ్ళూరు, ముండ్లమూరు, దర్శి పోలీస్ స్టేషన్ లను మరియు ఒంగోలు సబ్ పరిధిలోని చీమకుర్తి పోలీస్ స్టేషన్ లను గురువారం జిల్లా ఎస్పీ గారు సందర్శించి పోలీసు స్టేషన్ లోని లాకప్, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జి.డి మరియు రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను, వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలన్నిటిని పరిశీలించారు. పని చేయుచున్న సిబ్బంది వివరాలు, వారి విధి నిర్వహణ పని తీరు గురించి ఆరాతీశారు. ప్రతి స్టేషన్ ఆవరణను పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ ఫైల్స్ ను తనిఖీ నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, స్టేషన్ రికార్డ్స్ అన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. మహిళలు,పిల్లలు భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అలాగే నేరాలను అరికట్టేందుకు గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక చర్యలపై అడ్డుకట్ట వెయ్యాలన్నారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు విజబుల్ పోలీసింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.స్టేషన్ పరిధిలో బీట్లు తిరిగే సమయంలో చెడునడత/హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలన్నారు. సిబ్బందికి కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని,ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, అలాగే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, సిబ్బందికి ఏమన్నా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ గారి వెంట తాళ్ళూరు ఎస్సై విజయకుమార్, దర్శి ఎస్సై సుమన్, చీమకుర్తి ఎస్సై వెంకట కృష్ణయ్య, చీమకుర్తి పిఎస్సై రాజమోహన్ రావు మరియు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారులు.
- అధికారులు స్పందించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తాం.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్



ఆస్పరి, తెలంగాణ ముచ్చట్లు : మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం సమస్యలకు నిలయంగా మారిందని, విద్యార్థుల సమస్యలను సంక్షేమ శాఖ అధికారులు గాలికి వదిలేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు ఘోరంగా విఫలం చెందాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహానికి గత కొన్ని సంవత్సరాలుగా ఇంచార్జ్ గా, ఇతర వసతి గృహ వార్డెన్ లకు అదనపు బాధ్యతలు అప్పజెప్పా, విద్యార్థులకు సమస్య వస్తే చెప్పుకునేందుకు వార్డెన్ కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, మరీ ముఖ్యంగా మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మత్తులు చేయించడం లేదని వారు అన్నారు. వసతిగృహానికి అవసరమైన కుక్,కమాటి, వాచ్మెన్,ట్యూటర్లు కూడా లేరని, దీంతో విద్యార్థులే వివిధ సందర్భాల్లో ఆ పాత్రలు పోషించి, కాలం వెలదీస్తున్నారని అన్నారు. ఇంఛార్జ వార్డెన్ గా బాధ్యతలు నిర్వహించేవారు సుదూర ప్రాంతాలకు సంబంధించిన వారై ఉన్నారని, వారు కేవలం మూడు లేదా ఐదు రోజులకు ఒకసారి వచ్చి సందర్శించి,వెళ్లిపోతున్నారని దీంతో విద్యార్థులు సమస్యలు వచ్చిన తీర్చే నాధుడు లేరని అన్నారు. అంతేకాకుండా వసతిగృహంలో ఫ్యాన్లు, దుప్పట్లు లేకపోవడంతో, క్రిందనే విద్యార్థులు నిద్రిస్తున్నారని అన్నారు. అదేవిధంగా బాలికల వసతి గృహంలో విద్యార్థులకు పహార గోడ లేకపోవడంతో విద్యార్థినీ లకు రక్షణ కరువైందని అన్నారు.



# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి మద్దతును తెలియజేసిన సమాజవాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్

కందుకూరు,తెలంగాణ ముచ్చట్లు : ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మాజీ సీఎం, వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేధర్నా గురువారం జరిగింది. సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మద్దతును తెలియజేశారు.ఆయన ని గఎంపీ మిథున్ రెడ్డి, అఖిలేష్ యాదవ్ ని పరిచయం చేశారు. అనంతరం అఖిలేష్ యాదవ్ తో కలిసి మీడియా సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్ పాల్గొన్నారు.




# ఆటోనగర్ ఏర్పాటు నిధులు ఇవ్వండి

## ఎంఎల్ఏ పార్థసారథి

ఆదోని, తెలంగాణ ముచ్చట్లు : ఆదోని పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు సహకారం అందించి, నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అభిషిత్ కిషోర్ గారిని ఆదోని శాసనసభ్యులు పార్థసారథి గారు కోరారు. బుధవారం మంగళగిరిలో ఏపీఐఐసీ కార్యాలయంలో ఎం,డి ని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి కలిసి ఆదోని పట్టణంలో ఆటోనగర్ ఆవశ్యకత గురించి వివరించారు. ఆదోని పట్టణంలో సుమారు 10 వేల మంది వాహనాలను మరమ్మతులు చేసే కార్మికులు ఉన్నారని వారి తక్షణ అవసరం కోసం ప్రభుత్వం పెద్దపీఠ చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని వారి దృష్టిని తీసుకెళ్లారు. గతంలో వాహన మరమ్మతులదారులు ఏపీఐఐసీ కి 33 లక్షలు వీరి వాటాగా కూడా చెల్లించినట్లు గుర్తుచేశారు. ఆటోనగర్ ఏర్పాటు కొరకు పట్టణంలో స్థల సేకరణ చేసి, వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ జయతీర్థ ఆరాధన

మంత్రాలయం,తెలంగాణ ముచ్చట్లు : వైభవంగామంత్రాలయం లోని శ్రీ మఠంలో శ్రీ జయతీర్థ ఆరాధన వైభవంగా జరిగింది.ఉదయం విద్యాపీఠం విద్యార్థులు శ్రీ మఠంలో శ్రీ జయతీర్థ అష్టోత్తరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మఠం ప్రాకారంలో రథోత్సవ ఊరేగింపు వైభవంగా జరిగింది. శ్రీ జయతీర్థులకు మంగళారతి నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొని భజనలు ఆలపించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఊంజల మంటపంలో శ్రీ మఠ పండితుల ఉపన్యాసాలు భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు, శ్రీ జయతీర్థుల చరిత్రపై అవగాహన కల్పించాయి. హెచ్.హెచ్.శ్రీ స్వామీజీ అనుగ్రహ సందేశంతో అందరినీ ఆశీర్వదించి కార్యక్రమాన్ని ముగించారు.

గమనిక: శ్రీ జయతీర్థ ఆరాధన ఆనెగుండి క్షేత్రంలో 24వ తేదీ నుండి 26వ తేదీ జూలై 2024 వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించబడుతుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# మహానంది అరటికి దేశవ్యాప్త గుర్తింపుకు తీసుకవస్తాం

## - చెంచుగూడెంలో సమస్యలను పరిష్కరిస్తాం
## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు :**మహానంది మండలంలో సాగుచేసే సుగంధం అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బనానా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించి అరటి ఉత్పత్తి దారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ మహానంది సుగంధ అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకవచ్చి జియో ట్యాగింగ్ కోసం ప్రయత్నిస్తామన్నారు. అరటి రైతులు తమ అనుభవాలకు తోడు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుకోవాలని కోరారు. పండించిన అరటి పంటలకు ఏపీ ఎక్స్‌పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా మార్కెటింగ్ కు కృషి చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న అరటి పంటలకు వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ వచ్చేలా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. రైతులు కోరిన 2 లక్షల వరకు పంట రుణాల పరిమితిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అల్లీనగరం గ్రామంలో అరటి తోటలను, బుక్కాపురం పంచాయతీ శ్రీనగర్‌లో పసుపు పంటను కూడా కలెక్టర్ సందర్శించి సాగు ఖర్చులు, పంట సాగు విధానాలను రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన క్షేత్రస్థాయి అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఆధునిక పద్ధతులను తెలియజేయడంతో పాటు పంట దిగుబడి నాణ్యత పెంచేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మహానందిలోని చెంచులక్ష్మి గూడెం వద్దకు చేరుకొని మామిడితోట చేపట్టిన గిరిజన రైతులతో ముచ్చటిస్తూ... మామిడి తోటలోని అంతర్గత పంటలను ఆదాయం వచ్చేలా వేసుకోవాలన్నారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు, ఎలా ఉన్నారు అంటూ వివరాలు అడిగారు. పాఠశాలల్లో ఫీజులు అడుగుతున్నారని గిరిజన మహిళలు తెలుపగా తాను మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెంచుగూడెంలో ఆర్ఓఎఫ్ఆర్ కింద మిగిలిన రైతులకు పట్టాల పంపిణీకి, విద్యుత్ కనెక్షన్ కు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ గిరిజనులతో అన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద డ్వామా ఏర్పాటు చేసిన ఫారం పాండ్‌లను కలెక్టర్ పరిశీలిస్తూ రెండు ఎకరాలకు ఒక్కొక్క ఫారం ఫండ్ త్రవ్వకునేలా చర్యలు తీసుకోవాలని ఏపీడిని కలెక్టర్ ఆదేశించారు. చెంచుగూడెంలో పొలం గట్టు చుట్టూ ఇచ్చిన కొబ్బరి మొక్కలను సంరక్షించి పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వేతన సవరణ కమిటీకి చైర్మన్ ను వెంటనే నియమించాలి - ఎస్టీయూ

## - 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి - ఎస్టీయూ
## - విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి - ఎస్టియూ




**ఆదోని,తెలంగాణముచ్చట్లు:**స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో పట్టణ ఆర్థిక జంబులయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు,రాష్ట్ర కౌన్సిలర్ జి.వీరచంద్ర యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు వి.రమేష్ నాయుడు మాట్లాడుతూ వేతన సవరణ కమిటీ కి చైర్మన్ ను వెంటనే నియమించాలని కోరారు..గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగులను ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టిందని విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలసిన కరువు బత్యం బకాయిలు, సరెండర్ లీవ్ లకు సంబంధించిన సొమ్ము, పిఆర్సి బకాయిలు, ఏపీజిఎల్ఐ, జిపిఎఫ్ రుణాలు, పండుగ అడ్వాన్సులు రావలసిన సొమ్మును గత ప్రభుత్వం దారి మళ్ళించారు. ఉద్యోగుల సహనంతో ఓర్చుకొని ఎన్నికల సమయంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పమన్నారు కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలకు అనుగుణంగా 30% మధ్యంత మృతి ప్రకటించి ఆదుకోవాలని 117 జీవోను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఉపాధ్యాయుల ప్రక్షాన ఈ ప్రభుత్వం ఉందని నిరూపించుకునేందుకు సమస్యలతో పాటు వారికి రావలసిన బకాయిలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు ఆదోని పట్టణ శాఖ అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు రవి - భీమరాజు మరియు వీరేష్,గంగానాయక్, వెంకట్రామిరెడ్డి,శ్రీరాములు, జయరాముడు,నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు జిల్లాలో పెండింగ్ లో వున్న ఎస్సీ, ఎస్టీ కేసుల గూర్చి హైకోర్టులో మాట్లాడానికి వెళ్లిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ

**అమరావతి, తెలంగాణ ముచ్చట్లు :**జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలో నిరంతరం దళిత గిరిజనుల పైన హత్యలు దాడులు మానభంగాలు భూకబ్జాలు కుల వివక్షత జరుగుతూ ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు కావడం జరిగినది. ఎస్సీ ఎస్టీ కేసులను కింద కోర్టు వారు నిర్లక్ష్యం చేసి బాధితులకు ఎంతో అన్యాయం జరుగుతూ ఉన్నది. దీని విషయంపై నేడు అమరావతి హైకోర్టు నందు ఎస్సీ ఎస్టీ కేసులు బాధితులకు త్వరగా న్యాయం చేకూర్చే విధంగా హైకోర్టులో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ రంగస్వామి జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మణికుమార్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జి మాదాసు రాజబాబు తదితరు నాయకులుపాల్గొన్నారు.



## రహదారులపై ప్రమాదాల నివారణకు

# తగిన చర్యలు తీసుకోవాలి

## - కర్నూలు నగరంలో ట్రాఫిక్ రద్దీకి యాక్షన్ ప్లాన్ రూపొందించండి







**కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు :** రహదారులపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా రహదారి భద్రతా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై 51 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని, ఆ ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు వెంటనే తగిన చర్యలు తీసు కోవాలని నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలుగా గుర్తించిన 52 ప్రాంతాలలో కూడా ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు అవుతున్నందున ఓర్వకల్ ఎయిర్పోర్ట్ వద్ద వీలయితే అండర్ పాస్ లేదా అప్రోచ్ రోడ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, 40 అధికారులను ఆదేశించారు.. ఈ అంశంపై మాట్లాడేందుకు తగిన పరిష్కారం తో 40 ్రాణ% తన వద్దకు రావాలని కలెక్టర్ సంబంధిత అధికారికి సూచించారు. ఈ అంశంపై డిఓ లేఖను కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు. నన్నూరు హౌసింగ్ కాలనీ నుండి డైరెక్ట్ గా రోడ్ ఉన్నందున అలా కాకుండా అవసరమైన సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎల్లమ్మ గుడి దగ్గర ట్రాఫిక్ ను నియంత్రణ ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న సమస్య అని ఇది జెన్యూన్ సమస్య అని, ఈ సమస్యకు తగిన పరిష్కారం లభించేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ రద్దీకి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.. బళ్లారి చౌరస్తా,హాస్పిటల్, రాజ్ విహార్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను కలెక్టర్ అధికారులతో చర్చించారు..స్ట్రీట్ వెండర్స్ కు,ఆటో స్టాండ్ ఏర్పాటు గల ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణంలో కొంత స్థలాన్ని గుర్తించి ఆటో స్టాండ్ ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఉందా పరిశీలించాలన్నారు...ఆసుపత్రి వైపు ఉన్న రోడ్డును వెడల్పు చేయగలమా, ఆసుపత్రి కాంపౌండ్ వాల్ లోపలికి నిర్మించి ఒక ఆటో స్టాండ్, స్ట్రీట్ వెండార్స్ జీవనాధారం కోసం దుకాణాలు ఏర్పాటు అంశాలపై అదనపు మున్సిపల్ కమీషనర్, ట్రాఫిక్ పోలీసు అధికారులు ఆసుపత్రి సూపరింటెండెంట్ తో చర్చించాలన్నారు. కలెక్టరేట్ నుంచి ఆసుపత్రికి వెళ్లే దారిలో గేదెలు, ఆవులు ఉంటున్నాయని, అలా ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ చాలా స్థలం ఆక్రమించాయని, వాటిని తగ్గించే అవకాశం ఉందా పరిశీలించాలన్నారు.. సి క్యాంపు సెంటర్లో ఆర్టీసీ బస్సులను రోడ్డు మధ్యలో ఆపుతున్నారని, అలా జరగకుండా డ్రైవర్లకు తగిన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. రాజ్ విహార్, హాస్పిటల్, మద్దూర్ నగర్ తదితరచోట్ల బస్ స్టాప్ లు సర్కిల్స్ కు దగ్గరగా ఉండడం వల్ల రద్దీ ఎక్కువగా ఉంటోందని, వీటిని కొద్దిగా జరిపి ముందుకు పెట్టే అవకాశముందేమోనని పరిశీలించాలని కలెక్టర్ ఆర్ టి సి ఆర్ ఎం ను ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ తగ్గేందుకు వీలుగా రాజ్ విహార్ సమీపంలో ఉన్న పాత డిపో నుండి నందికొట్కూరు, నంద్యాల బస్సులు తిరిగే అంశాన్ని కూడా పరిశీలించాలని కలెక్టర్ ఆర్ టి సి ఆర్ ఎం ను ఆదేశించారు. నగరంలో పనిచేయని సీసీ కెమెరాల స్థానంలో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. నగరంలోకి లారీలు, భారీ వాహనాలు నిర్దిష్టమైన సమయంలో అనుమతించేలా తగిన ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ అంశాలన్నింటిపై యాక్షన్ ప్లాన్ రూపొందించేందుకు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. డిటిసి, మున్సిపల్ కమిషనర్ ట్రాఫిక్ సిఐ, ఆర్ అండ్ బి ఎస్ ఈ, నేషనల్ హైవేస్ పిడి లు నలుగురితో కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు..నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలు, జంక్షన్ ఇంప్రూవ్మెంట్, కరెంట్ పోల్ షిఫ్టింగ్, రోడ్ల విస్తరణ, మ్యాన్ హోల్స్ తదితర అంశాలపై సర్వే నిర్వహించి కమిటీ తగిన యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.సబ్ కమిటీ ట్రాఫిక్ రద్దీ నియంత్రణ తో పాటు ఆర్థిక అవసరం లేని పనులన్నీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆర్థిక అవసరాలతో ముడిపడిన పనులకు సంబంధించి అన్ని శాఖలు తగిన అంచనాలతో నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి 15 రోజులలోపు కేసు వెరిఫై చేసి రిపోర్ట్ను అందజేస్తే 2 లక్షల బీమా అందుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ పోలీసు రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారులపై ప్రమాదాలు, తీసుకోవలసిన చర్యలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని, వచ్చే సమావేశానికి సమగ్రమైన వివరాలతో రావాలని పోలీసు, రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ నగరంలో చాలా చోట్ల సిసి కెమెరాల్లో విజువల్స్ సరిగ్గా కనపడం లేదని, దొంగతనాలను కనిపెట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని తెలిపారు. రహదారులపై ప్రమాదాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273


# సినిమా న్యూస్



# 'మిస్టర్ బచ్చన్'.. బిజినెస్ గట్టిగానే..




మాస్ మహారాజ్ రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మిస్టర్ బచ్చన్ మూవీ ఆగష్టు 15న ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. మిరపకాయ్ మూవీ తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న సినిమా ఇదే కావడంతో కాస్త హైప్ నెలకొని ఉంది. కమర్షియల్ డైరెక్టర్ గా హరీష్ శంకర్ కి మంచి పేరుంది. గద్దల కొండ గణేష్ మూవీ తర్వాత చాలా లాంగ్ గ్యాప్ తీసుకొని హరీష్ శంకర్ ఈ చిత్రాన్ని రెడీ చేస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మిక్కీ జే మియర్ ఈ సినిమాకి మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. గద్దల కొండ గణేష్ తర్వాత మరోసారి హరీష్ శంకర్ మిక్కీని మిస్టర్ బచ్చన్ సినిమా కోసం ఎంపిక చేశారు. మిక్కీ జే మియర్ కి గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో సక్సెస్ లో రాలేదు. మరల మిస్టర్ బచ్చన్ సినిమాతో బౌన్స్ బ్యాక్ అవ్వాలని ఆయన అనుకుంటున్నారు. అందుకే మాస్ బీట్స్ తో అదిరిపోయే సాంగ్స్ ను ఈ సినిమాకి మిక్కీ అందించారు. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఇప్పటికే మూవీ బిజినెస్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. థీయాట్రికల్, నాన్ థీయాట్రికల్ కలిపి 40 కోట్ల బిజినెస్ ఈ సినిమా పైన జరిగిందని తెలుస్తోంది. రీజనల్ లాంగ్వేజ్ చిత్రంగానే మిస్టర్ బచ్చన్ సినిమా రెడీ అవుతోంది. ఈ లెక్కన చూసుకుంటే సాలిడ్ బిజినెస్ మిస్టర్ బచ్చన్ పై జరిగిందని చెప్పొచ్చు. మూవీ డిజిటల్ రైట్స్ ని నెట్ ఫ్లిక్స్ ఫ్యాన్సీ ధరకి సొంతం చేసుకుందంట. రవితేజ కెరియర్ లోనే హైయెస్ట్ డిజిటల్ రైట్స్ మిస్టర్ బచ్చన్ కి వచ్చినట్లు తెలుస్తోంది. ఈగల్ లాంటి డిజాస్టర్ తర్వాత కూడా రవితేజ సినిమాకి 40 కోట్ల బిజినెస్ జరగడం అంటే మామూలు విషయం కాదు. దీనికి హరీష్ శంకర్ ట్రాక్ రికార్డ్ ఒక రీజన్ అని చెప్పొచ్చు. అలాగే హిందీలో సూపర్ హిట్ అయిన అజయ్ దేవగన్ రైడ్ మూవీకి రీమేక్ గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. మూవీపైన కూడా పాజిటివ్ బజ్ ఉంది. రెండు సాంగ్స్ ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యాయి. రవితేజ సినిమాలు ఫ్లాప్స్ అయిన కూడా ఇప్పటికి అతనికి సాలిడ్ మార్కెట్ ఉంది. ఈ ఫ్యాక్టర్స్ అన్ని కలిసి రావడంతో మిస్టర్ బచ్చన్ సినిమాకి మంచి బిజినెస్ జరిగిందంట.

# ఆ విషయంలోనూ తమన్నా తగ్గేదేలే!




మిల్కీబ్యూటీ తమన్నా సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. హీరోయిన్ అవకాశాలతో పాటు, వచ్చిన ఏ చిన్న ఛాన్స్ కూడా వదులుకోవడం లేదు. అవసరం మేర గెస్ట్ అప్పి రియన్స్ ఇస్తుంది. ఐటం పాటల్లో సత్తా చాటుతుంది. భాషతో సంబంధం లేకుండా ఎక్కడ ఛాన్స్ ఉంటే? అక్కడ తమన్నా ఉంటుందని నిరూపిస్తుంది. మరోవైపు ఫిట్ నెస్ విషయంలోనే అమ్మడు అంతే కేరింగ్ తీసుకుంటుంది.నిత్యం వర్కౌట్లు, యోగా లాంటివి క్రమం తప్పకుండా చేస్తుంది. మిల్కీలో ఆమెరుపుకు అసలు కారణం అదేనన్న సంగతి తెలిసిందే. అలాగే అమ్మడు మంచి ఫుడీ అని కూడా తాజాగా రివీల్ చేసింది. గుల్బర్ బ్లాగ్స్ అనే ఇన్ స్టా పేజీని నెటి జనులతో పంచుకుంది. ఇందులో ఫుడ్ ఐటమ్ లు వెంట వెంటనే ఛేంజ్ అవుతుంటాయి. మోమస్, ఐస్ క్రీమ్స్, బర్గర్స్, చాక్లెట్స్, హాట డాగ్ ఇలా అన్నిరకాల పదార్ధాలు ఉ ంటాయి. మీ మైండ్ లో ఏం రన్ అవుతుందని ఎవరైనా అడిగితే? నేను ఇదే చెబుతానని ఫుడ్ పై తనకున్న ఆసక్తిని చెప్పకనే చెప్పింది. ఇది పూర్తిగా నిజమని కచ్చితంగా చెప్పింది. అలాగే ఫుడ్ విషయంలో ఏ మాత్రం రాజీపడనంది. ఫిట్ నెస్ కోసం ఇష్టమైన ఆహారం వదులుకోను. కడుపునిండా లాంగిచేస్తా. కానీ అందుకు తగ్గట్టు వ్యాయామం చేస్తా. క్యాలరీలు కరిగిస్తా. శాఖాహారం ఎక్కువగా తీసుకుంటానని, ఎక్కువగా మంచి నీళ్ళు తాగుతానని తెలిపింది. ఇక తమన్నా సినిమాల విషయానికి వస్తే ఇటీవలే %-%బాక్%-% సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా తమిళ్ లో బాగానే ఆడింది. ఇందులో అమ్మడు ఇద్దరు పిల్లల తల్లిగా నటించింది. ఇంతవరకూ మామ్ పాత్రను తమన్నా పోషించలేదు. తొలిసారి ఆతరహా పాత్రలోనూ కనిపించి ముచ్చట తీర్చుకుంది. ప్రస్తుతం వేద, స్త్రీ-2, ఒదెల రైల్వేస్టేషన్-2 చిత్రాల్లో నటిస్తోంది. ఇవిగాక కొత్త ప్రాజెక్ట్ లు క్యూలో పెట్టింది.

# చిన్న సినిమాకి ఒక్క మంచి పాట చాలు



ఈరోజుల్లో చిన్న సినిమాలు జనాల దృష్టిని ఆకర్షించడానికి మంచి ప్రమోషనల్ కంటెంట్ ఎంతో అవసరం. టీజర్, ట్రైలర్ తో పాటుగా ఒక చార్ట్ బస్టర్ సాంగ్ పడితే ఆటోమేటిక్ గా అందరూ ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. అదే మూవీకి మంచి బిజినెస్ జరిగేలా చూస్తుంది.. అదే ప్రేక్షకులను థియేటర్ల వరకూ రప్పిస్తోంది. ఆ తర్వాత టాక్ బాగుంటే సినిమా థియేటర్లో కొన్నాళ్ళు ఆడుతుంది. అందుకే ఇటీవల కాలంలో చిన్న మీడియం రేంజ్ బడ్జెట్ తో తీసే చిత్రాలకు కాస్త పేరున్న సంగీత దర్శకుడిని పెట్టుకుంటున్నారు. పేమెంట్ కాస్త ఎక్కువైనా సరే, మంచి పాటలు కావాలనే ఉ ద్దేశ్యంతో నోటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ నే తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో పాటలతో సినీ ప్రియుల దృష్టిని ఆకర్షించిన చిన్న సినిమా "ధూం ధాం". దీనికి మలయాళ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ సంగీతం సమకూర్చారు. ఆయన ఇంతకముందు తెలుగులో 'మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు' 'భలే భలే మగాడివోయ్' 'ఊపిరి' 'ప్రేమమ్' 'మజ్ను' 'నిన్ను కోరి' 'గీత గోవిందం' మజిలీ' 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' లాంటి ఎన్నో చిత్రాలకు చార్ట్ బస్టర్ ఆల్బమ్స్ అందించారు. ఇప్పుడు 'ధూం ధాం' మూవీకి మ్యూజిక్ కంపోజ్ చేసారు. ఇప్పటికే 'ధూం ధాం' చిత్రం నుంచి వచ్చిన 'మల్లెపూల టాక్సీ..', 'మాయా సుందరి..' పాటలు సంగీత ప్రియులను అలరించాయి. మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా లేటెస్టుగా 'టమాటో బుగ్గల పిల్ల..' అంటూ సాగే థర్డ్ సాంగ్ లిరికల్ సాంగ్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. గోపీ సుందర్ ఈ పాటకు బ్యూటిఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. గీత రచయిత రామజోగయ్య శాస్త్రి ఈ సాంగ్ కు క్యాచీ లిరిక్స్ రాయగా.. గాయనీ గాయకులూ గీతా మాధురి, శ్రీకృష్ణ కలిసి ఆకట్టుకునేలా పాడారు. ఈ డ్యూయెట్ చూడ్డానికి కూడా బాగా కలర్ ఫుల్ గా ఉంది. దీనికి 'నా సామిరంగా' డైరెక్టర్ విజయ్ బిన్నీ కొరియోగ్రఫీ చేసారు.

# స్విమ్ షూట్ లో క్యూట్ బ్యూటీ సెగలు!



టూపీస్..బికినీ స్విమ్ షూట్లు హీరోయిన్లు అంతా మెప్పిస్తుంటారు. ఫ్రెష్ ఫీల్ ని తీసుకురావడం కోసం రకరకాల స్విమ్ షూట్లు ధరిస్తుంటారు. కెమెరా అప్పిరియన్స్ బ్యూటీలంతా పరితపిస్తుంటారు. నలుగురిలో సమ్ థింగ్ స్పెషల్ గా హైలైట్ అవ్వాలనిది ప్లాన్. ఈ విషయంలో త్రిదా చౌదరి మరింత అడ్వాన్స్ గా ఉంటుంది. డిజైనర్ బీచ్ వేర్స్ లో కవ్వించడం సొగసరి ప్రత్యేకత.టూపీస్..బికినీలో కొత్తగా ట్రై చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తుంది. చేతిలో సినిమాలు లేకపోయినా ఇన్ స్టాలో లక్షల ఫాలోవర్స్ ఉన్నారంటే ఇది ప్రధాన కారణమన్నది తెలిసిందే. తాజాగా అమ్మడు పర్ఫెక్ట్ బీచ్ వేర్ లో తళుకులీనిన వైనం ఆహా అనిపిస్తుందంటే అతిశయోక్తి కాదు. రిసార్ట్ లో అమ్మడు ఇలా రిలాక్స్ అవుతోంది. వైట్ అండ్ గ్రీన్ కాంబినేష్ స్విమ్ షూట్ త్రిద స్కిన్ టోన్ కి పర్ఫెక్ట్ గా సూటయింది.ఇందులో త్రిదా చౌదరి నేచులర్ బ్యూటీని హైలైట్ చేసింది. క్యూట్ స్మైల్ తో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. త్రిదా అందం చూపరులను విశేషంగా ఆకట్టుకుం టోంది. సొగసరి వెండి తెరపై కనిపించి చాలా కాలమవుతోన్న సంగతి తెలిసిందే. త్రిదా చౌదరి బెంగాలీ అందం. తొలుత అక్కడి చిత్రాలతోనే ఎంట్రీ ఇచ్చింది. అటుపై నిఖిల్ హీరోగా నటించిన సూర్య వర్సెస్ సూర్య చిత్రంలో నటించింది. ఆ తర్వాత మనసుకు నచ్చింది-..-7--అనుకున్నది ఒకటి..అయ్యింది ఒకటి లాంటి తెలుగు చిత్రాల్లో నటించింది. కానీ ఇవేవీ త్రిదాకి అంతగా పేరు తీసుకురాలేదు. హిందీలో కూడా కొన్ని సినిమాలు చేసింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com